వనమహోత్సవ లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 6: వనమహోత్సం కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం నిర్ధేశించిన 59 లక్షల మొక్కలను నాటి లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా వనమహోత్స సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 22 శాఖలకు 59 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. శాఖల వారీగా ఇచ్చిన టార్గెట్‌ను పూరి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీఆర్‌డీఓ అప్పారావులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి స్పందించాలి
- గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ నాయక్

మీడియాతో మాట్లాడుతున్న సంజీవ నాయక్

తుంగతుర్తి, జనవరి 6: మండలంలోని సింగారం తండాలో గిరిజనులపై దాడులు చేసినవారిని కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ నాయక్ డిమాండ్ చేశారు. సింగారం తండాలో గిరిజనులను దుర్భాషలాడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ సోమవారం సీఐ శ్రీను నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంజీవ నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. సింగారం తండాలో 40 ఏండ్లకు పైగా ఉన్న రోడ్డును మూసి వేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, వారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీఏ సైదులుకు సంబంధించిన వ్యక్తులుగా తండా గిరిజనులు చెబుతున్నారన్నారు. దాదాపు వంద ఎకరాల భూమిలోకి వెళ్లేందుకు వినియోగిస్తున్న రోడ్డును మూసేస్తుండడంతో గిరిజనులు ఎదురు తిరిగారని తెలిపారు. గిరిజనులు రోడ్డుపై ధర్నాకు దిగడంతో తాత్కాలికంగా పనులు నిలిపివేశారని పేర్కొన్నారు. అయితే, రోడ్డును మూసి వేయాలనుకున్న వారికి తనకు ఎలాంటి సంబంధం లేదని.. తన పేరు చెప్పిన పలువురు గిరిజనులపై కోమటిరెడ్డి పీఏ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించారన్నారు. రోడ్డు అడిగిన గిరిజనులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. గిరిజనులపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి గిరిజనులపై వరుసగా జరుగుతున్న ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన నాయకులు, తండా వాసులు పాల్గొన్నారు.

నా భూమితో మంత్రి పీఏకు సంబంధం లేదు

- భూమి యజమాని వెంకటేశ్వర్లు

తుంగతుర్తి, జనవరి 6: మండలంలోని సింగారం తండాలో ఉన్న తన భూమికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పీఏ దూదిగాని సైదులుకు ఎలాంటి సంబంధం లేదని భూమి యజమాని సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2008లో సింగారం తండాలో 16.04ఎకరాల భూమిని తాను కొనుగోలు చేసి పట్టా చేయించుకున్నట్లు తెలిపారు. ఆ భూమిని సింగారం తండా పెద్ద మనుషుల సమక్షంలోనే వరంగల్ జిల్లాకు చెందిన మాదారపు అశోక్, కాకిరాల హరిప్రసాద్‌లకు ఇటీవల అమ్మినట్లు తెలిపారు. కాగా, తాను కొనుగోలు చేసిన సమయంలో కానీ, అమ్మిన సమయంలో కానీ భూమిలో దారి ఉన్నట్లు రెవెన్యూ నక్షలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. తండాలో అమ్మించిన వ్యక్తులే ఇప్పుడు తండాలో ఉన్న రైతులను, మహిళలను రెచ్చగొట్టి ఘర్షణకు దారితీసే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

జిల్లాలో పలు గ్రామాల్లో భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

సూర్యాపేట టౌన్, జనవరి 6: అవంతిపురం పంప్‌హౌస్‌లో పంపింగ్ మ్యాన్‌ఫోల్డ్ గ్యాస్‌కిట్ ఫెయిల్యూర్ కారణంగా మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ, సూర్యాపేట మున్సిపల్ ఈఈ కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 95 ఎంఎల్‌డీ ఇమాంపేట నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు, చిలుకూరు, కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, పెన్‌పహాడ్, సూర్యాపేట మండలాలతో పాటు ఆయా మండలాల పరిధిలోని గ్రామాలతో పాటు 15 ఆవాసాలు, 4 విలీన ఆవాసాల్లో నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. తిరిగి ఈ నెల 7న రాత్రి వరకు పునరుద్ధరించనున్నట్లు వెల్లడించారు.

'అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి'

సూర్యాపేట టౌన్, జనవరి 6: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడించారు. అనంతరం మాల సంఘాల జేఏసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించగా అక్కడ నిరసన తెలిపారు. మాల సంఘాల జేఏసీ నాయకులు బొల్లెద్దు దశరథ, కట్టా సైదులు, కట్ల మురళి, జంగం కరుణాకర్, రవి, బొల్లెద్దు వినయ్, పిట్టల భాగ్యమ్మ, బోయిళ్ల అరుణ్, బొప్పని కవిత, నాగేంద్ర, సుమలత తదితరులు పాల్గొన్నారు. కాగా, అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తలమల్ల హసేన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి, కార్యాలయ ఇన్‌ఛార్జి ఉమాశంకర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దాసరి దేవయ్య, కంచరదాసు ఆనందరావు, గాజుల నర్సయ్య, కాసిమల్ల వెంకటనర్సయ్య, ఇట్టమల్ల భిక్షం పాల్గొన్నారు.

'విద్యాసంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి'

కోదాడ, జనవరి 6: విద్యాసంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధి దుర్గాపురంలోని మదీనా తుల్ ఉలూం మదర్సా స్వర్ణోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మదర్సాను స్థాపించి గత 50 ఏళ్లుగా ఉచిత వసతితో విద్యను అందిస్తున్న వ్యవస్థాపకుడు అబ్దుల్ ఖాద్రి, రాషాదీ, మౌలానా అహ్మద్ నద్వీలను అభినందించారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా మెంబర్ మౌలానా అబూ తాలిబ్ రహమానీ తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

కోదాడ, జనవరి 6: మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో గత కొన్నేళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని వాపోయారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, కుడుముల గోపి, నాగరాజు, సురేశ్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మ, సుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE OF DISSOLUTION OF THE PARTNERSHIP FIRM

This is to inform that the partnership firm **M/S SHVASA&Co.** having office at #13-82, pillalamarri, Suryapet, Suryapet, Telangana-508213. Vide Registration No.325 of 2019 date 30-09-2021. Registar of firms NALGONDA Dist, Suryapet, Telangana, is Disolved vide rule of 4 of T.S. partnership Act 1932 with effect from 6th day of January 2025.

M/S SHVASA&Co.
All Partners

రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలి

- బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్
- మండల కేంద్రాల్లో నిరసనలు

సూర్యాపేట రూరల్ : తాసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మఠంపల్లి, జనవరి 6: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ సర్పంచులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కొండేటి సుధాకర్‌రెడ్డి, బాబునాయక్, నాయకులు వెంకటరమణ, అయ్యప్ప, ఎల్లావుల నాగయ్య, కోట నాయక్, పల్లె మట్టయ్య, నాగునాయక్, రామచంద్రయ్య, కొమ్ము సైదులు, జాల కిరణ్, నందిపాటి సోమయ్య, నాగరాజు, మట్టయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలో చేపట్టిన నిరసనలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు అప్జల్, లోతు కృష్ణనాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఒక్కవంతుల పార్థసారధి, మాజీ సర్పంచులు బానోతు వెంకటేశ్వర్లు, రాంసైదులు, కర్ణాటి నాగిరెడ్డి, నకిరేకంటి ప్రసాద్, రవీందర్, పంగ వీరస్వామి, గాలి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు మేకల ప్రవంతి శోభన్‌బాబు, కడియం స్వప్న, కడప ఇసాక్, బెక్కం విజయ్‌కుమార్, గోవర్ధన్, శ్రీను, నారాయణ, రవికుమార్ పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో నిర్వహించిన నిరసనలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు అప్జల్, పి.వీరయ్య, వెంకటేశ్వర్లు, పోరళ్ల సత్యనారాయణ, బోసు, సైదులు, ఏడుకొండలు, హనుమంతరావు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: జిల్లా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు కాటసాని వెంకట్‌రెడ్డి, ఈదుల యాదగిరి, రమణారెడ్డి, పుల్లారెడ్డి, సుదర్శన్, వాసుదేవరెడ్డి, నవీన్, నాగరాజు, రవి, కిరణ్, అశోక్, మెట్టు వినోద్, మధు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా నాయకుడు ఇంద్రసేనారావు, మాజీ సర్పంచులు బిట్టు నాగేశ్వర్‌రావు, దారవత్ భిక్షం, ధర్మయ్య, మామిడి పరంధాములు, మీసాల లింగయ్య, బొల్లెద్దు వినోద్, కొండ జానకిరాములు, దాచేపల్లి సుధాకర్, యల్లంల జగన్, మేకల శ్రీనివాస్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో మండలంలోని దేవునిగుట్ట తండాలో నిరసన తెలిపారు. నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, మాజీ సర్పంచు వీరోజీ, పాండునాయక్, భద్రునాయక్, సైదమ్మ, విజయమ్మ, రమాదేవి, విజయ పాల్గొన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో మద్దిరాలలో నిరసన తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, పాతూరి లింగారెడ్డి, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న, మారెల్లి యాకయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అనంతగిరిలో..

గరిడేపల్లిలో..

మఠంపల్లిలో..

తుంగతుర్తి: దేవునిగుట్ట తండాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మద్దిరాలలో సూర్యాపేట-దంతాలపల్లి రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'మహిళ లకు అండగా న్యాయ సేవాధికార సంస్థ'

సూర్యాపేట లీగల్, జనవరి 6: న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు అండగా ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ఏమైనా చట్టపరమైన సమస్యలు ఉంటే న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి డి.మల్లయ్య, డిఫెన్స్ కౌన్సిల్‌లు సత్యనారాయణ పిళ్లై, వాణి, న్యాయవాదులు పాల్గొన్నారు.

'పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి '

కోదాడ టౌన్, జనవరి 6: మెప్మా సిబ్బంది పట్టణంలో పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ అన్నారు. సోమవారం కోదాడలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదలకు న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే.మూర్తి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, న్యాయవాదులు గట్ల నరసింహారావు, అక్కిరాజు, యశ్వంత్, అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేశ్‌బాబు, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌సాయికి మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నివాళి

అరుణ్‌సాయి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, జనవరి 6: పట్టణానికి చెందిన అరుణ్‌సాయి అనే వ్యక్తి సోమవారం మృతిచెందగా, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, నాయకులు కర్ణ సుందర్‌బాబు, చలిగంటి వెంకట్, అభిదర్‌నాయుడు పాల్గొన్నారు.

'ఆసుపత్రి నిర్మాణంలో అవినీతిని అరికట్టాలి'

సూర్యాపేట టౌన్, జనవరి 6: ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో లోపాలను సరిదిద్దాలని, అవినీతికి పాల్పడుతున్న డీజేపీఆర్ సంస్థ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీపీజేఆర్ సంస్థ కాంట్రాక్ట్ దక్కించుకోగా, ప్రస్తుతం దాని డీపీఆర్‌ను మార్చి నిర్మాణ పనులు మొదలు పెట్టారని తెలిపారు. పని సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, మాస్‌లైన్ నాయకులు పాల్గొన్నారు.

8న ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

సూర్యాపేట అర్బన్, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజు ముత్వాల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌కు 2025లో డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తికానున్న విద్యార్థులు హాజరుకావొచ్చని పేర్కొన్నారు.

11 నుంచి టెక్నికల్ కోర్సు పరీక్షలు

సూర్యాపేట అర్బన్, జనవరి 6: ఈ నెల 11వ తేదీ నుంచి 17 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. టైలరింగ్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ వెంట కుట్టుమిషన్ తీసుకురావాలని సూచించారు. మొత్తం 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో యువతి మృతి

హుజూర్‌నగర్, జనవరి 6: హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన చికాకోళ్ల సాత్విక (19) అనే యువతి గుండెపోటుతో మృతిచెందింది. సాత్విక తండ్రి శ్రీనివాస చారి తెలిపిన వివరాల ప్రకారం.. సాత్విక హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో డిగ్రీ సెకండియర్ చదువుతోంది. గత శనివారం జ్వరం రావడంతో హుజూర్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరోజు చికిత్స అందించినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా షుగర్ లెవెల్స్ 700 ఉన్నట్లు తేలింది. ఈ క్రమంలోనే సోమవారం గుండెపోటుకు గురై మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారని శ్రీనివాస చారి తెలిపారు.

ఏఓ అందుబాటులో ఉండడం లేదని రైతుల నిరసన

మఠంపల్లి, జనవరి 6: వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తూ సోమవారం మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట రైతులు, బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చినప్పుడల్లా మండల వ్యవసాయాధికారి అందుబాటులో ఉండడం లేదని, సంబంధిత సమాచారం అడిగినా ఏఓ లేరని ఏఈఓ చెబుతున్నారని రైతులు తెలిపారు. సోమవారం కూడా కార్యాలయంలో లేరని, మరో మండలానికి ఇన్‌ఛార్జి కావడంతో ఇక్కడ అందుబాటులో ఉండడం లేదని ఏఈఓలు సమాధానం చెబుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు ఏఓ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీ జగన్‌నాయక్, రైతులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, పి.రామచంద్రయ్య, యల్లావుల నాగయ్య, జాల కిరణ్, సైదులు, నాగరాజు, మట్టయ్య పాల్గొన్నారు.

'మలిదశ ఉద్యమకారుల పాదయాత్రను జయప్రదం చేయాలి'

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మలిదశ ఉద్యమకారులు

గరిడేపల్లి, జనవరి 6: ఈ నెల 7న పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గా నుంచి ప్రారంభమయ్యే మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, మలిదశ ఉద్యమకారుడు రాం సైదులు కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో పాదయాత్ర ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మలిదశ ఉద్యమకారులకు ఇండ్లు, రూ.25 వేల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి నాగిరెడ్డి, వీరస్వామి, బానోతు వెంకటేశ్వర్లు, వెన్న రవీందర్‌రెడ్డి, గాలి రామకృష్ణ, నూకపంగు ప్రసాద్, కడప ఇసాక్, మేకల శోభన్‌బాబు, గోవర్ధన్, మచ్చ హుస్సేన్, విజయ్, శ్రీను, సైదులు, నారాయణ, నరహరి తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి'

సూర్యాపేట అర్బన్, జనవరి 6: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు నియమాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొని ఇతరులకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, రెహమతుల్లా, జానీ పాషా పాల్గొన్నారు.

మద్దిరాల: రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రం మద్దిరాలలోని హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఐ వీరన్న రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మునగాల, జనవరి 6: మండలంలోని కొక్కిరేణిలో ఉన్న వివేకానంద వైద్యశాలలో క్యాన్సర్ వ్యాధిపై సోమవారం మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ టెస్టులు చేయించుకోవాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అందుకు అవసరమైన కిట్లను ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో డీప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్, తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

తుంగతుర్తి, జనవరి 6: మండలంలోని అన్నారం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, సంగెం గ్రామంలో సంగెం-నూతనకల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, డీఈ లింగనాయక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

గరిడేపల్లి, జనవరి 6: అక్రమంగా తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని పొనుగోడు క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఐ నరేశ్ తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో సూర్యాపేట వైపు నుంచి వచ్చిన 8 మినీ ట్రాలీలను ఆపి తనిఖీ చేయగా అనుమతులు లేకుండా 31 ఎద్దులు, 10 దున్నలను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటిని ఏపీలోని పల్నాడు జిల్లా గురజాల సంతకు తరలిస్తున్నారని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మేళ్లచెర్వులో నకిలీ పైపులు పట్టివేత

మేళ్లచెర్వు, జనవరి 6: మండల కేంద్రంలోని మారుతి ఎంటర్‌ప్రైజెస్ షాపులో సుధాకర్ పీవీసీ ఇండస్